# Outstanding Achievement - Success Stories Created




Bus Stop at Tenugudem Village constructed by NSS Unit Anurag Group of Institutions Chief guest R.Gokul Krishnan, Regional Director and Mrs. N. Krishnaveni, Village Sarpanch




Cycle rickshaw's for garbage collection in the Venkatapur village to Make village Clean & Green by Anurag NSS Unit




Books distribution program to government school students at sai guda




Books distribution to 4th class student



Books distribution to 1st class students



Books distribution to 5th class students




Wheelchair to physically challenged person in Korremula Village
By NSS Anurag Group of Institutions



Addressing the villagers at hillstorm village Gajulagattu,Warangal




Helping the families




Helping the senior citizens



Families in the village affected by the hillstorm

# వడగళ్లవాన బాధితులకు విద్యార్థుల ఆర్థిక సాయం




గాజులగట్టులో పేద రైతులకు ఆర్థిక సహాయం

**గాజులగట్టు(గూడూరు), న్యూస్‌టుడే:** మండలంలోని గాజులగట్టులో వడగళ్ల వానతో నష్టపోయిన పేద రైతులకు హైదరాబాద్‌కు చెందిన అనురాగ్(సీవీఎస్ఆర్) విద్యాసంస్థల విద్యార్థులు శుక్రవారం రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని గాజులగట్టుకు చెందిన కోరె గౌరయ్య కుమారుడు రమేష్ హైదరాబాద్‌లోని అనురాగ్ విద్యాసంస్థలో ఎంటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ ఏడాది మార్చి 4న మండలంలోని గూడూరు, గుండెంగ, గాజులగట్టు, అయోధ్యపురం, రాజన్‌పెల్లి, బొల్లెపెల్లి, నాయకపెల్లి, తీగలవేణి, గోవిందపురం,అప్పరాజుపెల్లి, మట్టెవాడ, మచ్చర్ల, దామరవంచ గ్రామాలలో వడగళ్లవానతో నలుగురు మృతిచెందగా, 200 మందికి గాయాలయ్యాయి. పంటలకు తీవ్ర నష్టం జరిగి, పశువులు, మేకలు, గొర్రెలు మృతిచెందాయి. ఈ విపత్తుపై పత్రికల్లో వచ్చిన కథనాలను చూసిన రమేష్, తోటి విద్యార్థులు సాయం చేయటానికి ముందుకు వచ్చారు. వారినుంచి సేకరించిన రూ.50 వేల నగదును రమేష్ గురువారం గాజులగట్టులోని 15 మంది నిరుపేద రైతులకు విద్యా సంస్థల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి మల్లేష్, గ్రామ ఉపసర్పంచ్ కాముగాని అబ్బయ్య, గ్రామ పెద్దల చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యాసంస్థల అధినేత పల్లం రాజేశ్వర్‌రెడ్డి సైతం ఆర్థిక సాయం చేయటానికి హామీ ఇచ్చినట్లు రమేష్ తెలిపారు.

# 'విద్యార్థులు సేవా దృక్పథం కలిగి ఉండాలి'



మాట్లాడుతున్న గోకుల కృష్ణ

**ఘట్‌కేసర్, న్యూస్‌లైన్:** విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని జాతీయ సేవ పథకం(ఎన్‌ఎస్‌ఎస్) రీజియన్(హైదరాబాద్) ముఖ్య అధికారి గోకుల కృష్ణ పేర్కొన్నారు. మండల పరిధిలోని తెనుగుగూడలో శనివారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్మించిన బస్టాండ్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం వెంకటాపూర్ అనురాగ్ విద్యాసంస్థల్లో ఎన్‌ఎస్‌ఎస్ పథకం అవగాహన సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాల్లో వ్యక్తిత్వ వికాసం, సమస్యలను ఎదుర్కొనే విధానం తదితర అంశాలపై శిక్షణనిస్తారన్నారు. కేవలం చదువు, తరగతి గదికే పరిమితమైన విద్యార్థి సంపూర్ణ వ్యక్తిగా ఎదగలేడని, సమస్యల పరిష్కారంలో అనుభవం లేని విద్యార్థి బయటి ప్రపంచంలోకి వెళ్లిన తర్వాత నిరాశ, నిస్పృహలకు గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్‌గా చేరి సామాజిక సేవతో పాటు పరిపూర్ణ వ్యక్తిగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల డెరైక్టర్ భగవంతరావు, ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి మల్లేష్, అకాడమిక్ సమన్వయకర్త శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి కవిత తదితరులున్నారు.